## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కమిషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలి..

**- ఎన్నికల నిర్వహణను పక్కగా నిర్వహించాలి - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**అచ్చంపేట, నవంబర్ 23 ప్రభాతవార్త:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కమిషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆదేశించారు. గురువారం అచ్చంపేట పట్టణంలో జేయంజే పాఠశాలలో నియోజకవర్గానికి సంబంధించిన 274 పోలింగ్ కేంద్రాల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాల స్ట్రాంగ్ రూమ్‌లో నిర్వహిస్తున్న ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను కలెక్టర్ ఉదయ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాలెట్ యూనిట్‌పై బ్యాలెట్ షీట్‌ను సిద్ధం చేయడానికి సీరియల్ నెంబర్లు, అభ్యర్థుల పేర్లు మరియు వారికి కేటాయించిన చిహ్నాల ఏర్పాటు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి అంశాన్ని సీసీ కెమెరాల ఆధ్వర్యంలో పకడ్బందిగా నిర్వహించాలని, ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ పూర్తైన తర్వాత పొలిటికల్ పార్టీల ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ నిర్వహించి ఈవీఎంల పనితీరుపై పరిశీలించి వారికి పూర్తి స్థాయి నమ్మకాన్ని కలిగించాలని సూచించారు. ఈవీఎంల పనితీరు, బ్యాలెట్ మిషన్ ద్వారా ఓటింగ్ చేసే ఏ విధంగా ఓటింగ్ చూపిస్తుందో వీవీ ప్యాట్ ద్వారా వారికి చూయించాలన్నారు. రెండో విడత ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ యంత్రాల నెంబర్లను ఆయా కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్ యంత్రాలవి ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించే ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌ల నిర్వహణ తదితర అంశాల నిర్వహణపై ఆర్ఓ గోపిరామ్‌ను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియను అత్యంత పకడ్బందిగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చెంచు పెంటలలో ఏర్పాటు చేసిన అవసరమైన వసతులు కల్పించాలని, ఎన్నికల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. అచ్చంపేట రిటర్నింగ్ అధికారి గోపిరామ్, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.



ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న దృశ్యం

## కాంగ్రెస్ పార్టీదే అధికారం..

**సరితమ్మ క్యాంప్ కార్యాలయం జరిగిన**

**విలేకరుల సమావేశంలో ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎంపీ మల్లు రవి**

**గద్వాల ప్రతినిధి నవంబర్ 23 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీ మల్లు రవి విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి 90 నుంచి 100 సీట్లు రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన పోయి మంచిపాలన వస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాబోతున్నాడని స్వయంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒప్పుకొనొ రేవంత్ రెడ్డి వస్తే ఇబ్బందిగా మారుతుందని ఉద్దేశ్యంతో రేవంత్ రెడ్డిపై మాట్లాడటం కాంగ్రెస్ గెలుపునకు నాంది అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మునిగిపోయే నావ అని, కాంగ్రెస్ పార్టీలోకి దూకి ప్రాణాలు రక్షించుకొనే పనిలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పడ్డారని జ్యోషం చెప్పారు. బిఆర్ఎస్ పార్టీకి పోలీసు యంత్రాంగం ప్రవేటు సైన్యంగా పనిచేస్తుందని ఆయన పోలీసు శాఖను విమర్శించారు. ఆనాటి రజాకార్ల వ్యవస్థను గుర్తుచేసే విధంగా బిఆర్ఎస్ పాలన ఉందన్నారు. బ్రిటిష్ పరిపాలన పోవడానికి మనవాళ్ళు ఎన్ని పోరాటాలు చేసారో అదే ధోరణిలో నేడు తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీని తప్పించడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, దీనికి అన్ని వర్గాలు ప్రజలు సహకరించాలని కోరారు. రాష్ట్రలో ప్రజలు అందరూ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వైపు ఉన్నారని తెలిపారు. డిసెంబర్ 3వ తేదీన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నరకాసుర వదా అవుతుందని ఆ రోజే గద్వాల కాంగ్రెస్ అభ్యర్ధి సరిత సమక్షంలో భారీగా దీపావళి జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సరిత ఎంఎసి మైక్రో బయోలజీ చదువుకున్న వ్యక్తి కావడం వల్ల చిన్న వస్తువులను కూడా పరిశోధన చేసే పరిజ్ఞానం కల్గిన చదువు చదివిన వ్యక్తి మీ నియోజకవర్గం అభ్యర్థి కావడంతో మీ నియోజకవర్గంలో చిన్న సమస్యలు కూడా పరిష్కారం చేయడంలో సాయర్థ్యం కల్గిన నాయకురాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ హయంలో ఇరిగేషన్ అభివృద్ధి జరిగిందని నాగార్జున్ సాగర్, శ్రీశైలం, జూరాల, నెట్టంపాడు, ర్యాలంపాడు, ద్యాగదొడ్డి, నాగర్ దొడ్డి, తాటికుంట, తూముకుంట రిజర్వాయర్ ప్రాజెక్టులన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే చేపట్టిందన్నారు. 26వ తేదిన ప్రియాంక గాంధీ భారీ బహిరంగ సభను గద్వాలలో విజయవంతం చేయాలని మల్లు రవి కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మల్లురవి

## ఈవీఎం వివిప్యాట్ల కమీషనింగ్ ప్రారంభం..

**జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 23, ప్రభాతవార్త :** వనపర్తిలో ఈవీఎం వివిప్యాట్ల కమీషనింగ్ ప్రారంభమైనట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. సోమవారం చిట్యాల వ్యవసాయ మార్కెట్ గోదాములో ఎన్నికల సెక్టోరియల్ అధికారులతో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ముందు వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు సోమేశ్ మిశ్రా సమక్షంలో ఈవీఎంల కమీషనింగ్ ప్రారంభించినట్లు తెలిపారు. ఈసీఐ నిబంధనాల ప్రకారం ఈవియంల రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రకారం క్రమ పద్ధతిలో మ్యాచింగ్ చేసిన బ్యాచింగ్లను స్ట్రాంగ్ రూమ్లో భద్రపరిచిన కంట్రోల్, యూనిట్ల బ్యాలెట్ యూనిట్ల, వివి ప్యాట్ లను వీడియో గ్రఫీ ద్వారా తెరిచి ఈవీఎంలను ఈసీఐఎల్, బెల్ ఇంజనీర్లతో ఈవీఎంల కమీషనింగ్ చేసినట్లు తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో 28 సెక్టోరియల్ బృందాలకు, 28 రూట్‌ల వారీగా ఈనెల 23, 24తేదీలలో కమీషనింగ్ చేసి స్ట్రాంగ్ రూమ్లో భద్రపరుస్తారని తెలియజేశారు. అధికారులందరూ ఈవీఎం కమీషనింగ్‌పై ఎలాంటి అనుమానం లేకుండా సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని ఈసందర్బంగా అధికారులకు సూచించారు.



ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కమిషనింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న దృశ్యం

## ఈవిఎంలను జనరల్ అబ్జర్వర్ బిపి చౌహాన్ తనిఖీ

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు 23 ప్రభాతవార్త :** నవంబర్ 30న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో గురువారం మక్తల్‌లో నిర్వహిస్తున్న ఈవీఎంల కమిషనింగ్‌ను జనరల్ అబ్జర్వర్ బిపి చౌహాన్ తనిఖీ చేశారు. నియోజకవర్గానికి చెందిన పోలింగ్ కేంద్రాలకు సంబంధించి (రిజర్వుతో కలుపుకుని) 355బ్యాలెట్ యూనిట్‌లు, 355 కంట్రోల్ యూనిట్‌లు, 397 వివి ప్యాట్‌లను 19 టేబుల్స్ ద్వారా కమిషనింగ్ నిర్వహిస్తున్నారు.




సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ సెక్టోరియల్ అధికారులు బాధ్యతగా పని చేయాలన్నారు. గురువారం రాత్రిలోగా కమిషన్ ప్రక్రియ పూర్తి అవుతుందని మక్తల్ రిటర్నింగ్ అధికారి మయాంక్ మిత్తల్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, పోలింగ్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఈవిఎంలను తనిఖీ చేస్తున్న జనరల్ అబ్జర్వర్ బిపి చౌహాన్


## ఖర్చుల వివరాలు పరిశీలన..

**మహబూబ్‌నగర్‌బ్యూరో, నవంబరు 23 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీలో ఉన్న అభ్యర్థులకు సంబంధించిన రోజువారి ఎన్నికల ఖర్చుల వివరాలను మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం వ్యయ పరిశీలకులు డా. కుందర్ యాదవ్ గురువారం రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో పరిశీలించారు. అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో ఇప్పటివరకు రోజువారి చేసిన ఖర్చులకు సంబంధించిన లెక్కల వివరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల ఏజెంట్లకు ఖర్చులు నిర్వహణపై పలు సూచనలు చేశారు. అంతేకాక నియమ నిబంధనలను తెలియజేశారు.



ఖర్చుల వివరాలు పరిశీలిస్తున్న వ్యయ పరిశీలకులు

# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

## ఓటు వజ్రాయుధం..!

**ప్రజాస్వామ్యంలో గొప్ప అవకాశం**
**ఓటుకు ఐదేళ్ల విలువ**
**ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి**
**30న పోలింగ్ డిసెంబర్ 3న ఫలితాలు**
**మహబూబ్‌నగర్ జిల్లాలో 7,07698 మంది ఓటర్లు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 23 ప్రభాతవార్త :** ప్రజలకు ఓటు హక్కు అనేది వజ్రాయుధం లాంటిది. ప్రజాస్వామ్య దేశాలలో సరైన నాయకుడిని ఎన్నుకునేందుకు ఇది ఒక గొప్ప అవకాశం. ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికలలో ప్రజలు వారికి నచ్చిన నాయకులను ఎన్నుకునే అవకాశం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉంటుంది. రాష్ట్ర శాసనసభకు ఈనెల 30వ తేదీన పోలింగ్ నిర్వహిస్తున్న దృష్ట్యా మహబూబ్‌నగర్ జిల్లాలో ఓటుహక్కు కలిగిన ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనాల్సిన అవసరం ఉంది. మహబూబ్‌నగర్ జిల్లాలో మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర అసెంబ్లీ 3 నియోజకవర్గాలలో కలిపి 7 లక్షల ఏడు వేల 698 మంది ఓటర్లు నమోదై ఉన్నారు. వీరందరూ 30వతేదీ ఉదయం 7 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు నిర్వహించే పోలింగ్‌లో పాల్గొని స్వేచ్ఛగా ఓటు వేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నది. ఓటర్లు ఓటు వేసేందుకు 3 నియోజకవర్గాలలో కలిపి 835 పోలింగ్ కేంద్రాలతో పాటు మరో 2 ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అవరమైన తాగునీరు, నీడకోసం టెంట్లు, మహిళలు, పురుషులకు ప్రత్యేకంగా టాయిలెట్ సదుపాయం వంటివి కల్పించింది. అలాగే దివ్యాంగ ఓటర్ల కోసం వీల్‌చైర్లు ఏర్పాటు చేయడమే కాక, సాక్ష్యం యాప్ ద్వారా ఎవరైనా నమోదు చేసుకున్నట్లయితే అలాంటి దివ్యాంగ ఓటర్లకు రవాణా సౌకర్యం సైతం కల్పిస్తున్నది. ఇదేకాక ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కేంద్ర ఎన్నికల సంఘం కల్పిస్తున్నది. ఇక ఈ విడత ఎన్నికలలో 80 సంవత్సరాలు పైబడిన ఓటర్లు, దివ్యాంగ ఓటర్లకు హోం ఓటింగ్ సౌకర్యాన్ని కల్పించింది. జిల్లాలోని ఓటర్లు ఈనెల 30వ తేదీ జరగనున్న శాసనసభ ఎన్నికల పోలింగ్‌లో పాల్గొని వారి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి.



## కెటిఆర్ నోట హామీల వర్షం..

### 18 ఏళ్లకే సౌభాగ్యలక్ష్మి, తెల్ల కార్డుదారులందరికి సన్నబియ్యం

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు 23 ప్రభాతవార్త :** 18 ఏళ్లునిండిన ప్రతి కోడళ్లకు సౌభాగ్యలక్ష్మి పేరున రూ. 3వేలు తెల్లరేషన్ కార్డు ఉన్న వారందరికి సన్నబియ్యం ఇస్తామని మక్తల్‌లో రెవెన్యూ డివిజన్, బస్టాండ్, గురుకులాలకు భవనాలు, నియోజకవర్గానికి ఉన్న అన్ని మార్గాలు కొత్త రోడ్లు వేస్తామని ఐటిశాఖ మంత్రి తారకరామారావు హామీ ఇచ్చారు. అంతకు ముందు స్థానిక నాయకులు గజమాలతో కెటిఆర్‌ను సన్మానించారు. సమావేశానికి పెద్ద మొత్తంలో ప్రజలు హాజరయ్యారు. జాతీయ రహదారిపై కార్నర్ సమావేశం జరగడంతో దాదాపు గంటపాటు ఇరువైపులా వందలాది వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో అటు ప్రయాణీకులు పలు వాహనాల డ్రైవర్లు ఇబ్బందులు పడ్డారు. సీఎం కెసిఆర్ కొత్తగా 6 పథకాలను ప్రారంభిస్తున్నారని దానివల్ల అన్ని వర్గాల వారికి లబ్ది చేకూరే విధంగా ఉంటుందని అన్నారు. గురువారం సాయంత్రం అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ రహదారిపై అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎన్నికల ఇంఛార్జి కార్పోరేషన్ ఛైర్మన్ ఆంజనేయులుగౌడ్, ఉద్యమ నేత స్త్రీ, శిశు సంక్షేమ మాజీ ఛైర్మన్ లలితమ్మ హాజరు కాగా అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధించాక అన్ని రంగాలలో అభివృద్ధి చేసింది కెసిఆర్ అని రైతులకు ఉచిత కరెంటు, రైతుబంధు, కౌలు రైతులకు రైతుభీమా, రైతుబంధు వచ్చే రకంగా ఉంటాయన్నారు. అసైన్డ్ భూములకు రెగ్యులర్ పట్ల మార్పు చేస్తామని ధరణి వల్ల రైతులకు లబ్ది చేకూరుస్తుందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ధరణి రద్దుచేస్తే పట్వారి వ్యవస్థ తీసుకురావడం వల్ల దళారీ వ్యవస్థ ఏర్పడుతుందని ఆయన అన్నారు. 5 కి.మీ. దూరంలో ఉన్న కర్ణాటకలో ప్రభుత్వం గెలిపించడం వల్ల రైతులు కరెంటు కష్టాల పాలయ్యారని అన్నారు. మక్తల్ నియోజకవర్గంలో అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి తెరాస అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఓ పెద్ద లిస్ట్‌నే ఇచ్చాడని వాటన్నింటిని తను పూర్తి చేయాలంటే భారీ మెజార్టీతో ఆయనను గెలిపించాలన్నారు.



కెటిఆర్‌ను గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం



కెటిఆర్‌ను గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

## భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్‌లో ఉత్సాహం..

**ఏఐసిసి నేత, రాజ్యసభ సభ్యులు జైరాం రమేశ్**



మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యులు జైరాం రమేశ్

**మహబూబ్‌నగర్‌బ్యూరో, నవంబరు 23 ప్రభాతవార్త :** రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వచ్చిందని ఏఐసిసి అగ్రనేత, రాజ్యసభ సభ్యులు జైరాం రమేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. భారత్ జోడోయాత్ర కాంగ్రెస్ పార్టీకి ఒక శక్తి ఇచ్చిందన్నారు. భారత్ జోడోయాత్ర తర్వాత కర్నాటకలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినట్లు గుర్తు చేశారు. బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ఒక్కటేనని, ఈ పార్టీలతో ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ పడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రత్యేక తెలంగాణ ఏర్పడినట్లు తెలిపారు. తెలంగాణ బిల్లు లోకసభలో ప్రవేశపెట్టినప్పుడూ ఎక్కడికి వెళ్లినట్లు అని ప్రశ్నించారు. పదేళ్ల తర్వాత చూస్తే తెలంగాణలో కెసిఆర్ కుటుంబానికి లాభం కలిగిందని, ప్రజలకు ఏ మాత్రం ఎలాంటి ఉపయోగం జరగలేదన్నారు. ఒక కుటుంబం చేతుల్లోనే ప్రధాన మంత్రిత్వశాఖలు ఉన్నాయని ఆరోపించారు. దేశంలో తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ శాతం ఎక్కువగా ఉందని దేశంలో 10 శాతం ఉంటే తెలంగాణలో 15 శాతం ఉందన్నారు. యువకుల ఆత్మహత్యల్లో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. 9 ఏళ్లలో గ్రూప్ 1 ఉద్యోగాలను భర్తీ చేయకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణలో ప్రజల్లో మార్పు వచ్చిందన్నారు. సామాజిక తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం వల్ల వలసలు ఆగినట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు మోహన్‌కుమార్ మంగళం, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, మధుసూదన్‌రెడ్డి, సిరాజ్ ఖాద్రి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి..

**ఎన్నికల సాధారణ పరిశీలకులు సంజయ్‌కుమార్ మిశ్రా**

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 23 ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు ముఖ్యమైనదని ఎన్నికల సాధారణ పరిశీలకులు సంజయ్‌కుమార్ మిశ్రా అన్నారు. గురువారం ఆయన జడ్చర్ల పట్టణంలోని డా.బిఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 18 సంవత్సరాలు నిండిన, ఓటుహక్కు కలిగిన ప్రతి విద్యార్థి నవంబర్ 30వ తేదీ నిర్వహించున్న శాసనసభ ఎన్నికల పోలింగ్‌లో తప్పనిసరిగా వారి ఓటు వినియోగించుకోవాలని కోరారు. ఓటుహక్కు ఉన్నవారు ఓటింగ్‌లో పాల్గొనేందుకుగాను ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం - మిగతా2లో..



మాట్లాడుతున్న ఎన్నికల సాధారణ పరిశీలకులు

## సకాలంలో బియ్యాన్ని అందించని మిల్లర్లకు వరి ధాన్యాన్ని నిలిపివేయండి...

**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ అనిల్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబర్ 23 ప్రభాతవార్త:** జిల్లాలో 2022-23 రబీ, ఖరీఫ్ సంవత్సరానికి సంబంధించిన సీఎంఆర్ బియ్యాన్ని సంబంధిత మిల్లర్లు సత్వరమే డిసెంబర్ 31 నాటికి అందించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ ఆదేశించారు. గురువారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ నందు జిల్లాలోని మిల్లర్లు, సంబంధిత శాఖ అధికారులతో గత ఖరీఫ్, రబీ 2022-23 సీఎంఆర్ బియ్యంపై ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ కే.సీతారామారావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సివిల్‌సప్లై కమిషనర్ మాట్లాడుతూ గత ఖరీఫ్, రబీ 2022-23 సంవత్సరానికి సంబంధించిన ధాన్యం నాగర్‌కర్నూల్ జిల్లాలో 109 మిల్లులకు 2,99,663 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం అందించగా మిల్లుల నుంచి 2లక్షల 15వేల 98 మెట్రిక్ టన్నుల సీఎంఆర్‌బియ్యం ఎఫ్‌సీఐకి అందించాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 23 శాతం 45,645 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని మాత్రమే అందించి నాగర్‌కర్నూల్ జిల్లా రాష్ట్రంలోని చివరి స్థానంలో ఉందని ఆయన మిల్లర్లపై అసహనం వ్యక్తం చేశారు. డిసెంబర్ 31 నాటికి 1,55,953 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని అందించాలని ఆయన ఆదేశించారు. మిల్లులు సీఎంఆర్ బియ్యం పూర్తి స్థాయిలో అందించలేకపోవడంపై మిల్లర్లపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 31వరకు సీఎంఆర్ గడువు పెంచడం వలన బియ్యం అందించని మిల్లర్లు ఆ దిశగా సత్వర చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. అదే విధంగా మిల్లర్లు సీఎంఆర్ బియ్యానికి సంబంధించి వ్యయ పట్టికలు సరిచూసుకోవాలని, అలాగే ఎప్పటికప్పుడు సంబంధిత నివేధికలుకార్యాలయంలో అందించాలని సూచించారు. సీఎంఆర్ బియ్యం అందించని మిల్లుల వారీగా అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. 60 నుంచి 80 శాతం ఉన్న మిల్లులు 100 శాతం పూర్తి చేసి ఎఫ్‌సిఐకి సత్వరమే సీఎంఆర్ పూర్తి చేసిన మిల్లర్లతో షేరింగ్ చేసుకొని నిర్ధేశించిన గడువు లోపు అందించాలని, బకాయి మిల్లర్లకు సూచించారు. అదే విధంగా 2021 రబీకి సంబంధించి 6వేల 900 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం కూడా ఇప్పటి వరకు ఎఫ్‌సీఐకి పెట్టని మిల్లులపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ తెలంగాణ రాష్ట్రం నుంచి 20లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ తీసుకునేందుకు అనుతిచ్చిందని తెలిపారు. మిల్లర్లు అందరు సకాలంలో సీఎంఆర్ బియ్యాన్ని త్వరితగతిన అందించేందుకు రోజుకు 2వేల టన్నుల బియ్యాన్ని ఎఫ్‌సీఐకి పెట్టాలని ఆదేశించారు. అదే విధంగా రాష్ట్ర సివిల్ సప్లైకి రోజుకు 500 టన్నుల బియ్యాన్ని అందించాలని సూచించారు. ఇప్పటి వరకు బియ్యాన్ని సకాలంలో అందించని మిల్లులకు ఈ సారి వర్షకాలం వరి ధాన్యాన్ని మిల్లర్లకు అందించకూడదని అధికారులను ఆయన ఆదేశించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సీఎంఆర్‌కు బియ్యాన్ని అందించేందుకు మిల్లర్లపై ఒత్తిడి పెంచాలని ఆదేశించారు. మిల్లర్ల సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మిల్లర్ అసోసియేషన్ నుంచి ఆయనను శాలువా, పూలబోకెతో సన్మానించారు. అనంతరం ఆయన నాగర్‌కర్నూల్ నెల్లికొండ సత్యసాయి బారాబాయిల్డ్ రైస్ మిల్లును ఆయన అకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లులో ఉన్న వరి ధాన్యం, బియ్యం విలువలను ఆయన పరిశీలించారు. ఈ సమావేశంలో డీఎస్ఓ స్వామి, డీఎం సివిల్‌సప్లై బాల్‌రాజు, మిల్లర్ల అసోసియేషన్ కార్యదర్శి రవి, నవీన్, హకీం రాజేష్, ప్రతాప్‌రెడ్డి, మిల్లర్లు తదితరులు ఉన్నారు.



మిల్లర్లతో మాట్లాడుతున్న రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ అనిల్‌కుమార్



రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ అనిల్‌కుమార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## మండల వాల్మీకుల మద్దతు బిఆర్ఎస్ పార్టీకే



**ఇటిక్యాల, నవంబరు 23 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండలం నుండి వాల్మీకుల మద్దతు సీఎం కెసిఆర్ బలపర్చిన బిఆర్ఎస్ అభ్యర్థి విజయుడికే తమ మద్దతు ఉంటుందని వాల్మీకులు ప్రకటించారు. గురువారం మండల పరిధిలోని కొండేరు గ్రామ సమీపంలో తిమ్మాపురం, నారాయణనాయుడు ఏర్పాటు చేసిన వాల్మీకుల సమావేశంలో ఆయా గ్రామాల వాల్మీకులు పాల్గొన్నారు. సమావేశంలో ఎన్నో ఏళ్లుగా వాల్మీకులను ఎస్టీ జాబితా రిజర్వేషన్ కల్పించాలని పోరాటం చేస్తున్నామని అసెంబ్లీలో కూడా ముఖ్యమంత్రి కెసిఆర్ తీర్మాణం చేసి కేంద్రానికి పంపారని అందుకు బిఆర్ఎస్ పార్టీకే మన మద్దతు ఉండాలని మరోసారి బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాల్మీకులము ఎస్టీ జాబితా రిజర్వేషన్ సాధించుకుందామని అందుకు మనమంతా ఏకతాటిపైకి వచ్చి అలంపూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా చల్లా వెంకటరామిరెడ్డి నాయకత్వంలో అభ్యర్థి విజయుడుకు మనమంతా మద్దతు పలుకుదామని ప్రకటించారు. సమావేశంలో వాల్మీకి నాయకులు బొట్టు ఈరన్ననాయుడు, తిమ్మన్న నాయుడు, శేఖర్‌నాయుడు, సత్యం, నాగేష్ నాయుడు, కృష్ణ, వెంకట్ రాములు, ఆంజనేయులు, భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి..

**మొదటి పేజీ తరువాయి భాగం..**

నవంబర్ 30వ తేదీ సెలవు దినంగా ప్రకటించిందని, అయితే విద్యార్థులు సెలవును వృధా చేసుకోకుండా తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొనివారి ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటుకు చాలా విలువ ఉంటుందని, ఎంతో మంది ఒకే ఒక్క ఓటుతో గెలిచిన, ఓడిపోయిన దాఖలాలు ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు ఓటరు హెల్ప్ లైన్, సాక్ష్యం, సి విజిల్, సువిధ తదితర యాప్‌ల ప్రాముఖ్యత, ఎన్నికల్లో వాటి ప్రాధాన్యతపై గురించి చెప్పారు. పోలీస్ పరిశీల కురాలు ఐపిఎస్ అధికారిని ఇళక్కియా కరుణాగరన్ మాట్లాడుతూ ఓటు చాలా విలువైనదని, అంద రు పోలింగ్‌లో తప్పనిసరిగా పాల్గొని స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు వేయాలని కోరారు. జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్.మోహన్‌రావు, అడిషనల్ ఎస్పీ రాములు, జడ్చర్ల మండల విద్యాశాఖ అధికారిని మంజుల, ఇతర అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బృందం ఓటరు చైతన్యంపై విద్యార్థులకు వారి పాటల ద్వారా అవగాహన కల్పించారు.



మాట్లాడుతున్న ఎన్నికల
సాధారణ పరిశీలకులు సంజయ్‌కుమార్ మిశ్రా



హాజరైన విద్యార్థులు

## పోలీస్ వాహనాలు తనిఖీల్లో నగదు సీజ్..

**గద్వాల ప్రతినిధి నవంబర్ 23 ప్రభాతవార్త :** రాబోయే శాసన సభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్‌లో భాగంగా పోలీసులు నిర్వహిస్తున్న వాహనాల తనిఖీలలో 3,07,000/ రూపాయలు సీజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ ఐపీఎస్ తెలిపారు. గద్వాల్ పట్టణ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో ఎలాంటి రశీదులు లేని 1,07,000/ రూపాయలు, మనోపాడ్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో ఎలాంటి రశీదులు లేని 2,00,000/ సీజ్ చేసి జిల్లా గ్రీవెన్స్ రిడ్రెసెల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు జిల్లా ఎస్పీతెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైనా 50వేల రూపాయల కొద్దీ ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లారాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు, పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ తెలిపారు.



## జిఓ 98పై మాట తప్పిన బిఆర్ఎస్‌కు బుద్ధిచెప్తాం!

**చిన్నంబావి, నవంబరు 23 ప్రభాతవార్త :** కొల్లాపూర్ నియోజకవర్గంలో శ్రీశైలం నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తానని, జిఓ 98 ప్రకారం ఇంటికి ఒక ఉద్యోగం కల్పిస్తానని మాటచెప్పి పట్టించుకోని ఎమ్మెల్యేకు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని, అమలు చేయకపోతే రాజీనామా చేస్తానన్న మాట నిలబెట్టుకోలేదని రాజీనామా పత్రం చిన్నంబావి చెట్టుకు కడతానన్న కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మాటతప్పడం జరిగిందని ఎన్నికలో అతన్ని ఓడించడం ఖాయమని శ్రీశైలం నిర్వాసి తుల సంఘం వనపర్తి జిల్లా నాయకులు పెద్ద మల్లయ్య, రామచంద్రసాగర్‌లు అన్నారు. గురువా రం చిన్నంబావి మండల కేంద్రంలో సునిత ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశం లో వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో చిన్నంబావి మండల శ్రీశైల ని ర్వాసితుల గ్రామాలలో మట్టి మిద్దెలకు 1000 ఇండ్లకు ఆర్‌సిసి ఏపిస్తానని, అలాగే ఇంటికి ఒక ఉద్యోగం, లేదా 10 లక్షల రూ పాయల పరిహారం కల్పిస్తానని హామీ ఇచ్చి గెలిచాక వాటి ఊసే ఎత్తడం లేదని ఇది ఎమ్మెల్యే నిర్ల క్ష్య వైఖరి అన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా, ప్రజలకు ఏ మొహం పెట్టుకొని ఓట్లకోసం వస్తున్నావని ప్రశ్నించారు. నియోజకవర్గంలోని 27 గ్రామాలలో ప్రచారానికి వస్తే ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. జిఓ 98 ద్వారా ఒక్క ఉద్యోగం కూడా కల్పించకుండా, హామీల అమలు చేయకుం డా తప్పించుకు తిరుగుతున్నాడని ప్రజలందరు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో కాశన్నయాదవ్, లక్ష్మినారాణ, శివమల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగ ఓటర్లకు అవగాహన..

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 23 ప్రభాతవార్త :** రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో 80 సంవత్సరాల పైబడిన దివ్యాంగ ఓటర్లకు కల్పించిన హోమ్ ఓటింగ్‌లో భాగంగా మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో హోం ఓటింగ్ ప్రక్రియను గురువారం ప్రారంభించారు. మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అనిల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. హోం ఓటింగ్‌లో భాగంగా గురువారం వరకు 32 మంది హోమ్ ఓటింగ్‌లో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 93 మంది సీనియర్ సిటిజన్లు, 135 మంది దివ్యాంగ ఓటర్లు మొత్తం 228 మంది హోం ఓటింగ్ ఎంచుకోగా, ఇందుకుగాను 7 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఒక్కో బృందంలో పిఓ, ఒక ఏపిఓ, ఒక ఓపిఓ, మైక్రో అబ్జర్వర్, ఒక పోలీసు, విడియో కెమెరాతో సహా హోం ఓటింగ్ ఎంపిక చేసుకున్న వారితో ఓటు వేయించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. మూడు రోజులపాటు హోమ్ ఓటింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.



# రాజకీయంగా ఎదుగుదలను ఓర్వలేకనే నాపై దాడులు..

**సేవాలాల్ సేన అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్**
**పాత్రధారులే కాదు సూత్రధారులను కూడా అరెస్టు చేయాలని డిమాండ్**
**ఓ పోలీసు అధికారిపై కూడా అనుమానాలు**
**భార్య, చిన్న చిన్న పిల్లలు ఉన్నారు కాపాడాలంటూ విజ్ఞప్తి**

**బాలానగర్, నవంబరు 23 ప్రభాతవార్త :** తాను రాజకీయంగా, వ్యాపార పరంగా రోజు రోజుకు ఎదుగుతున్నందుకు కొంతమంది రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు ఓర్వలేక తనపై దాడులు చేసి చంపేందుకు కుట్ర పన్నుతున్నారని సేవాలాల్‌సేన జాతీయ అధ్యక్షులు సభావత్ శ్రీనివాస్ నాయక్ మీడియా ముందు తెలిపారు. గురువారం ఈ మేరకు తన భార్య కుటుంబ సభ్యులతో కలిసి బాలానగర్ మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పలు విషయాలు మీడియాకు వెల్లడించారు. హంతకులకు సుమారు రెండు కోట్లు ఇచ్చి తన హత్యకు పక్కా ప్రణాళికతో హత్య చేసేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. అంతేకాదు ఈ వ్యవహారంతో సిఐ జములప్ప, శంషాబాద్ ప్రాంతానికి చెందన బొర్ర మహెందర్ ముదిరాజ్ తదితర వ్యక్తులు తన హత్యకు కుట్ర పన్నారంటూ వ్యాఖ్యలు చేశారు. ఈనెల 17వ తేదీ సాయంత్రం ఏడుగంటల సమయంలో హైదరాబాద్ నుండి బాలానగర్ వెళ్తుండగా షాద్‌నగర పట్టణ శివారులోని చిలకమర్రి బస్‌స్టాప్ వద్ద తన ఫార్చునర్ వాహనాన్ని టిప్పర్ ద్వారా పథకం ప్రకారం ఢీకొట్టి చంపే ప్రయత్నం చేశారని అన్నారు. ఈ ఘటనలో తప్పించుకొని పారిపోతుండగా కొంతమంది కత్తులు, రాడ్లు పట్టుకొని తనను వెంబడించారని పేర్కొన్నారు. ఓ వ్యక్తి కారులో లిఫ్ట్ ఇచ్చి కాపాడాడని వెంటనే షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో వచ్చి ఫిర్యాదు చేశానని చెప్పారు. తన హత్యకు డ్రైవర్ సేవియా అలియాస్ శీను సహకరించారని అన్నారు. తన కార్ డ్రైవర్ బలవంతంగా బైపాస్ రోడ్డులో తీసుకెళ్లాడని ఫోన్‌లో చేపలు వచ్చాయని వండాలంటూ నిందితులకు అర్థమయ్యే కోడ్ భాషలో క్లూ ఇచ్చాడని చెప్పారు.



మీడియా సమావేశంలో
మాట్లాడుతున్న సేవాలాల్ సేన అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్

డ్రైవర్ సడన్‌గా తనకారు ఆపి దిగి పారిపోయాడని, అదే క్షణంలో టిప్పర్ వచ్చి తన వాహనాన్ని ఢీకొట్టిందని, టిప్పర్ ఢీకొట్టిన సమయంలో బండి నుజ్జునుజ్జు అయిందని తాను మాత్రం ప్రాణాలతో తప్పించుకోగలిగానని అన్నారు.

**పాత్రధారులే కాదు... సూత్రధారులను కూడ అరెస్టు చేయాలి...**

పక్కా ప్రణాళికతో తనను చంపేందుకు ప్రయత్నించిన పాత్రధారులతో పాటు సూత్రధారులను కూడా పోలీసు ఉన్నతాధికారులు అరెస్టు చేయాలని శ్రీనివాస్ నాయక్ విజ్ఞప్తి చేశారు. తన హత్యకు జడ్చర్ల రూరల్ సిఐ జములప్ప, శంషాబాద్ కనక మామిడికి చెందిన బొర్ర మహెందర్ ముదిరాజ్ కిరాయి హంతకులకు రెండు కోట్ల సుపారి ఇచ్చారని ఆరోపణలు చేశారు.

వారి పాత్రపై గతంలో రాజాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని అతని వల్ల తనకు ప్రాణహాని ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌తో పాటు ఢిల్లీలో జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్, మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీకి కూడా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. కొంత మంది రాజకీయ నాయకుల హస్తం ఉందని, వారి పేర్లు కూడా త్వరలో అనుమానాలు నిర్ధారించుకొని వెల్లడిస్తానని పేర్కొన్నారు.

**గిరిజన జాతి అండగా ఉండాలని విజ్ఞప్తి...**

సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మీడియా సమావేశంలో తనకు ప్రాణహాని ఉందని, ఖచ్చితంగా యువజన సంఘాలు, గిరిజన సంఘాలు, ప్రజా సంఘాలు తనకు మద్దతు ప్రకటించాలని, అండగా ఉండాలని వేడుకున్నారు. నాకు భార్య, చిన్నచిన్న పిల్లలు ఉన్నారు. వీరిబారి నుండి ఒక గిరిజనుడిని కాపాడండి అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. తనపై రౌడీషీట్ ఉన్నందుకు తనను రౌడీగా చిత్రీకరిస్తున్నారని బోరుమన్నారు. ఈ సంఘటనకు సంబంధించిన పలు పత్రాలను, సంబంధించిన ఫోటోలు మీడియా ముందు ఉంచారు.

# దేశానికి దిక్సూచిలా తెలంగాణ పాలన,పథకాలు..

**అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి తెలంగాణ సాధించిన విజయాలను ప్రజల ముందు పెట్టాం**
**ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 23, ప్రభాతవార్త :** దేశానికి దిక్సూచిలా తెలంగాణ పాలన, పథకాలు..అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి తెలంగాణ సాధించిన విజయాలను ప్రజల ముందు పెట్టామని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని పలు గ్రామాలు, తండల్లో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఉన్న మిగతా రాష్ట్రాల వారు తెలంగాణ అభివృద్ధి చూసి ఆశ్చర్యపోతున్నారని. పథకాలు ఎలా అమలు చేస్తున్నారని అడుగుతున్నారని వెల్లడించారు. తెలంగాణ వ్యవసాయాన్ని అందరి ఆశీస్సులతో దేశంలో ముందు వరసలో నిలబెట్టామని. ఆ రోజులలో కరెంట్ కష్టాలు, వ్యవసాయ బాధలు, వలసలు, పింఛన్ కోసం ఎదురుచూస్తే పరిస్థితులప ఒకసారి పథకాల పై అధ్యయనం చేస్తున్నారని వెల్లడించారు. తెలంగాణ వ్యవసాయాన్ని అందరి ఆశీస్సులతో దేశంలో ముందు వరసలో నిలబెట్టామని. ఆ రోజులలో కరెంట్ కష్టాలు, వ్యవసాయ బాధలు, వలసలు, పింఛన్ కోసం ఎదురుచూస్తే పరిస్థితులప ఒకసారి గుర్తుచేసుకుంటే తొమ్మిదిన్నరేళ్ల పాలనలో ఎంత మార్పు వచ్చిందో అర్థం అవుతుందన్నారు. నేను చెప్పే మాటలో సత్యం, దర్మం ఉంటే నాకు ఓటు వేయండని కోరారు. రాష్ట్ర అర్థిక పరిస్థితి పెరిగింది కాబట్టి సంక్షేమ పథకం పై దృష్టి పెట్టడం జరిగిందన్నారు. రైతులకు పెట్టుబడి ఖర్చులు పెరిగినందుకు గాను రైతుబంధు దశలవారీగా రూ.16 వేలకు పెంచుతున్నామని, ఇంటిగ్రేటేడ్ మూర్కెట్ ను మండల కేంద్రాలలో నిర్మిస్తున్నామని అన్నారు. పొలం ఉన్న వాళ్లకు రైతు బీమా ఇస్తున్నారని. భూమి లేని వారి పరిస్థితి అలోచించి సిఎం కేసీఆర్ ముందు చూపుతో వారందరికీ కెసిఆర్ భీమాను అమలుచేయనున్నారని తెలిపారు. ఒకసారి ఆలోచించాలని పేర్కొన్నారు. గృహలక్ష్మి పథకంను అర్హులైన వారందికీ అమలు చేస్తామని, 2014 కన్నా ముందు 10 ఏండ్లు కాంగ్రెస్ పాలనే... ఆనాటి కాంగ్రెస్ హయాంలో కేవలం 24 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు. కానీ 1 లక్ష 62 వేల ఉద్యోగాలు ఇచ్చినమన్నారు. పారిశ్రామిక రంగంలో 16 లక్షల మందికీ కొత్తగా ఉపాధి అవకాశాలు వచ్చాయని అన్నారు. నిజాలు చెప్పకుండా అబద్దాలను ప్రజలకు చెబుతూ ఏమార్చే ప్రయత్నం చేస్తున్నారని, చిన్న జిల్లాలు అయితే ప్రజలకు మంచి పరిపాలన అందుతుందని చిన్న జిల్లాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 46 జీవో ప్రకారంగా ప్రస్తుతం తాత్కాలికంగా ఇబ్బంది అయిన భవిష్యత్తు లో మంచి జరుగుతుందని తెలిపారు. 40 ఏండ్ల నుండిచిన్నారెడ్డి కాంగ్రెస్ ను పట్టుకుని ఉన్నాడు, కాంగ్రెస్ అంటే చిన్నారెడ్డి...చిన్నారెడ్డి అంటే కాంగ్రెస్ అనే విధంగా ఉన్నదన్నారు. డిల్లీకి పోయి సూటుకేసులు ఇస్తే చిన్నారెడ్డిని కాదని వేరే వాళ్లకు కాంగ్రెస్ టికెట్ ఇచ్చారు. ఇలాంటి వాళ్ళ భవిష్యత్తులో 5 ఏండ్లు చేస్తారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. వనపర్తిని జిల్లా చేసి ఉన్నత విద్యను పేదలకు అందుబాటులోకి తీసుకుని వచ్చానని తెలిపారు. మంత్రి వెంట ఎంపిపి కృష్ణ నాయక్, నాయకుడు నాగం తిరుపతి రెడ్డి, ఆయా గ్రామాల తండాల సర్పంచులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఖిల్లా ఘనపూర్ లో బిఆర్ఎస్ అభ్యర్థి నిరంజన్



హాజరైన జనం

# టిఆర్ఎస్,బిజెపి పార్టీలను ఓడించాలి..

**ప్రజలకు సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా పిలుపు.. సిపిఐ ఎంఎల్ ప్రజా పంత జిల్లా కార్యదర్శి,హనుమంతు..**

**అమరచింత, నవంబర్ 23, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలలో టిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం పార్టీలను ప్రజలు ఓడించాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంతా జిల్లా కార్యదర్శి, హనుమంతు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం అమరచింత మండల పరిధిలోని నందిమల్ల గ్రామ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో అవినీతి అహంకార టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, మతోన్మాద ఫాసిస్ట్ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని రెండు పార్టీలకు కొమ్ముకాస్తున్న ఎంఐఎంను తరిమికొట్టాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్లు అవినీతికి పాల్పడ్డారని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ పై చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం కేజీ లు పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని హామీ ఇచ్చిన ఇప్పటివరకు అమలు చేయకుండా కార్పొరేట్ విద్యాసంస్థలకు వ్యాపారంగా విద్యను మార్చారని అలాంటి టిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ఆయన ప్రజలను కోరారు. కేంద్ర ప్రభుత్వం విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి ఒక్కరికి అకౌంట్లో 15 లక్షలు వేస్తానని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పిన ఇప్పటివరకు నల్లధనం ఎక్కడికి పోయిందని ఆయన ప్రశ్నించారు ? అలాగే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలను విస్మరించిన టిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం పార్టీలను ఓడించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు, జిల్లా కార్యదర్శి ప్రసాద్, సిపిఐ ఎంఎల్ ప్రజా పంత నాయకులు, కే రాజన్న, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి, వెంకటేష్, ఆంజనేయులు, పిన్నంచర్ల వెంకటేష్, వినోద్, భక్తి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న హనుమంతు

# కానిస్టేబుల్ మృతదేహానికి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ

**వనపర్తి ప్రతినిధి, నవంబర్ 23, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి జిల్లా ఎస్పీ రక్షిత మూర్తి సంతాపం తెలిపారు. పెద్దమందడి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ బుధవారం కానిస్టేబుల్ బాలరాజు రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ సందర్భంగా వనపర్తి లోని శ్రీనివాసపురం లో ఎస్పీ రక్షిత కె మూర్తి నివాళులు అర్పించి ప్రగఢ సంతాపం తెలియజేశారు. తన చేతుల మీదుగా అంత్రక్రియ ఖర్చులకు గాను 20,000/ రూపాయల నగదును అందజేశారు. పోలీసు సంక్షేమం విభాగం నుండి ఈ నగదును వారి కుటుంబానికి అందజేసినట్లుగా తెలియజేశారు. కానిస్టేబుల్ సతీమణి మంజులను ఎస్పీ ఓదారుస్తూ తనకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ మరణించిన వాని కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. వారి వెంట వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్, డిఎస్పి ఆనంద రెడ్డి, వనపర్తి టౌన్ సిఐ మహేశ్వర్, కొత్తకోట సీఐ శ్రీనివాస రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు, టౌన్ ఎస్సై పెద్దమందడి ఎస్ఐ కొత్తకెట ఎస్సైలు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటయ్య, జిల్లా పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నివాళులు అర్పించిన :జిల్లా ఎస్పీ

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం..



**వెల్దండ, నవంబర్23 ప్రభాతవార్త:** మండలంలోని బొల్లంపల్లి గ్రామానికిచెందిన కాసోజుజంగాచారి అనారోగ్యంతో మృతిచెందారు. మృతుడికుటుంబాన్ని జీయాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్నజంగయ్యయాదవ్ కుటుంబాన్ని పరామర్శించి జంగాచారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జంగయ్యయాదవ్ మాట్లాడుతూ కుటుంబానికి అండగా నిలుస్తానని, అధైర్యపడవద్దన్నారు. కార్యక్రమంలో రామకృష్ణ, శంకర్, పర్వతాలు, జంగయ్య, అనంతరాములు ఉన్నారు.

## మద్దిగట్లలో రొట్టెల తయారీ మిషన్‌ను ప్రారంభించిన ఎంపిపి..!!



**భూత్పూర్, నవంబర్ 23, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం మద్దిగట్ల గ్రామానికి చెందిన కుప్పిరెడ్డి నాగమ్మ బ్యాంక్ ఆర్థిక సహాయంతో పొందిన రు.మూడు లక్షల విలువ చేసే రొట్టెల తయారీ మిషన్‌ను గురువారం భూత్పూర్ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ మాజీ సర్పంచి సత్తూర్ నారాయణగౌడ్‌తో పాటు నాయకులు నర్సింహారెడ్డి, రాంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఐకెపి బీపీఎం అమీద్, సలోమి, నాగమల్లిక, ఎపిఎం హైమావతి, రవికుమార్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

# పూర్తి వివరాలు తయారు చేయాలి..

**ఈసీ మార్గదర్శకాల ప్రకారం రూపొందించాలి**
**సాధారణ ఎన్నికల పరిశీలకులు సంజయ్‌కుమార్ మిశ్రా, జిల్లా పోలీసు పరిశీలకురాలు ఇళక్కియా కరుణాగరన్**





ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలిస్తున్న అధికారుల్చు

**మహబూబ్‌నర్ బ్యూరో, నవంబరు 23 ప్రభాతవార్త :** శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాల ఏర్పాటు విషయమై గురువారం సాధారణ ఎన్నికల పరిశీలకులు సంజయ్‌కుమార్ మిశ్రా, జిల్లా పోలీసు పరిశీలకురాలు ఇళక్కియా కరుణాగరన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ జి. రవినాయక్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, పాలమూరు విశ్వవిద్యాలయం విసి లక్ష్మికాంత్ రాథోడ్, రిజిస్ట్రార్ గిరిజ మంగతాయరు, అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ముందుగా పాలమూరు విశ్వవిద్యాలయంలోని ఇండోర్ స్టేడియం, లైబ్రరీ, ఎగ్జామినేషన్ బ్రాంచ్ తదితర భవనాలను వారు పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, నిర్దేశించిన విధంగా ఓట్ల లెక్కింపు కేంద్రాలకు సంబంధించి పూర్తి వివరాలతో సహా మ్యాపు, కొలతలు, డయాగ్రమ్ వంటివి తక్షణమే తయారు చేయాలని సాధారణ పరిశీలకులు సంజయ్‌కుమార్ మిశ్రా అధికారులకు సూచించారు. మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు అనిల్‌కుమార్, మోహన్‌రావు, నటరాజ్, పంచయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరెందర్‌రెడ్డి, సర్వేల్యాండ్ రికార్డ్సు ఏడి కిషన్‌రావు, రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి అధికార ప్రతినిధి రామలింగం రాజీనామా



**నారాయణపేట ప్రతినిధి, నవంబరు23 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీలో నిజమైన కార్యకర్తకు పార్టీలో ఎంత కష్టపడి పనిచేసిన గుర్తింపు దక్కడం లేదని రామలింగం ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ప్రచార పర్యటనలో భాగంగా రుద్రసముద్రం గ్రామానికి వస్తున్నానని కూడా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గ్రామానికి వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు. అది చూసి చాలా బాధపడుతు న్నట్లు ఆయన తెలిపారు. నిస్వార్థంగా పార్టీ కోసం పనిచేసే కార్యకర్తను గుర్తించని మక్తల్ బిఆర్ఎస్ పార్టీనాయకులు ఉద్యమకారులను సైతం అణగదొక్కి ఎలాంటి పదవులను ఇవ్వకుండా వారికి గౌరవం దక్కకుండా ఒంటెద్దు పోకడపై తీవ్ర అసంతృప్తితోపార్టీకి రాజీనామా చేస్తున్నానని అన్నారు. ఆయన దగ్గర నిత్యం ప్రతి ఒక్కరితో ఇష్టం వచ్చినట్లు మాట్లా డుతూరోజు రోజుకు కార్యకర్తలను దూరం చేసుకుంటున్నారని అన్నారు.

## కరెంట్ కావాలా.. కాంగ్రెస్ కావాలా..

- ఒక్క చాన్స్ కాదు..11సార్లు అధికారం ఇస్తే ఏం చేశారు..
- కాంగ్రెస్ హయాంలో తాగునీళ్లు కూడా ఇవ్వలేదు..
- ఇందిరమ్మ రాజ్యం అంటే ఆకలి కేకలు, గంజి కేంద్రాలు..
- పొరపాటున కాంగ్రెస్ వస్తే రైతుబంధు, కరెంట్ ఉండదు..
- మక్తల్ రోడ్ షోలో మంత్రి కేటీఆర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబర్ 23,ప్రభాతవార్త:** కరెంట్ కావాలా.. కాంగ్రెస్ కావాలో రైతులు ఆలోచించుకోవాలని, పొరపాటు కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ రైతబంధు రాదని ప్రజలు బాగా ఆలోచించి ఓటేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసెడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సమక్షంలో ఏర్పాటు చేసిన రోడ్ షోలో మంత్రి మాట్లాడారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి రైతుబంధు ఎత్తేస్తామంటుండు. .రేవంత్ రెడ్డి మూడు గంటల కరెంటు చాలంటున్నాడు, భట్టి విక్రమార్క ఏమో ధరణి తీసేస్తా అంటున్నాడని మళ్లీ పాత పట్వారీ వ్యవస్థ తీసుకొస్తామని చెబుతున్నారని కాంగ్రెస్ నాయకుల నిర్ణయాల వల్ల ఎవరికి మేలు జరుగుతుందో ప్రజలు ఆలోచించాలన్నారు. మళ్లీ దళారులు, పట్వారీలు కావాలా, లంచగొండులు కావాలో రైతులే నిర్ణయించుకోవాలన్నారు. ఎలుకలు ఉన్నాయని ఇల్లు కాలపెట్టుకుంటామా అని ఉదాహరించారు. మంచి చేస్తున్న, మంచినీళ్లు, సాగునీరు ఇచ్చిన ప్రభుత్వానికే మద్దతు పలకాలని కోరారు. కూర్చున్న చెట్టు కొమ్మను నరుక్కుందామా, మంచిని మళ్లీ ముందుకు తీసుకుపోదామా ఆలోచించుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఒక్క చాన్స్ కాదు 11సార్లు, 55ఏండ్లు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే కనీసం తాగునీళ్లు ఇవ్వలేదని మళ్లీ వచ్చి ఏం చేస్తారో చెప్పాలన్నారు. సోషల్ మీడియా నమ్మొద్దని స్వయంగా కొడంగల్, కామారెడ్డిలో రేవంత్ రెడ్డి ఓడిపోతున్నాడని, ఇంకా పార్టీ ఏం గెలుస్తుందని జోష్యం చెప్పారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే కర్ణాటక రైతుల పరిస్థితే వస్తుందన్నారు. ముండ్ల చెట్టుకునీళ్లు పోసి పండ్లు కావాలంటే రావని, అలాగే కాంగ్రెస్ వాళ్లకు ఓటేసి పనులు కావాలంటే కావని ప్రజలు ఆలోచించి నిర్ణయం మంత్రి కోరారు. ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, రైతుబంధు, కేసీఆర్ కిట్లు, రైతుబీమా, షాదీ ముబారక్, 24గంటల కరెంట్ ఇస్తున్నది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు. మహిళలకు డిసెంబర్ 3తర్వాత రామ్మోహన్‌రెడ్డి ఎమ్మెల్యే ఆయ్యాక, కేసీఆర్‌సీఎంఅయ్యాక గృహిణులకు సౌభ్యాగలక్ష్మి పథకం కింద రూ.3వేలుఅందజేస్తామన్నారు.సిలిండర్ రూ.400కే అందజేస్తామన్నారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ దొడ్డు బియ్యం స్థానంలో అన్నపూర్ణ అనే పథకం కింద సన్నబియ్యం ఇస్తామన్నారు. భూమి ఉన్న లేకున్న రైతుబీమా తరహాలో కేసీఆర్ బీమా పథకం తీసుకొచ్చి రూ.5 లక్షల బీమా పథకం అమలు చేస్తామన్నారు. అసైన్డ్ భూములున్న వారికి మరో శుభవార్త ఉందని, వాటిని పక్కాగా పట్టా భూములుగా మారుస్తామన్నారు. తొమ్మిదిన్నరేండ్లల్లో ఏం చేశామో చెబుతూ ఎన్నికల్లో పోటీలో వచ్చామని, మరి రేవంత్‌రెడ్డి ఏం మాట్లాడుతున్నాడో ప్రజలు ఒకసారి గమనించాలన్నారు. 3ఎకరాలు భూమి ఉన్న రైతులకు 24 గంటల కరెంట్ దండగ అని, అనవసరంగా ఇస్తున్నారని, 3గంటల కరెంట్ సరిపోతుందని,ఒక10హెచ్‌పీ మోటారు పెడితే మూడు గంటలు చాలంటున్నడు..మరి 10హెచ్‌పీ ఉన్న రైతులెందరు ఉన్నారు ఆలోచించాలే. రేవంత్ రెడ్డికి ఎతం తెలివుందో ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ హయాంలో కాలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు, ఎరువులు విత్తనాలకు బారులుదీరె పరిస్థితి ఉండేదన్నారు. ఇవాలా మళ్లీ కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ రాజ్యం తెస్తామంటున్నారని, ఆకలి కేకలు, గంజి కేంద్రాలు, నక్సలైట్ల పేరుతో పోలీసుల కాల్పులా..ఇందిరమ్మ రాజ్యంలో జరిగింది ఇదే కదా అని దుయ్యబట్టారు. ఆలోచించండి ఆగం కాకండి..కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు 200పింఛన్ ఇవ్వనోడు రేపు వచ్చి 4వేలు ఇస్తామంటే ఎవరైనా నమ్ముతారా అని ప్రశ్నించారు.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘించొద్దు

**నిబంధనలు ఉల్లంఘించిన ముగ్గురు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది తొలగింపు**





**మహబూబ్‌నగర్‌బ్యూరో,నవంబరు23 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించిందుకుగాను మహబూబ్‌నగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో డేటాఎంట్రీ ఆపరేటర్‌గాపని చేస్తున్న జాజాపూర్ సుదీప్ రెడ్డి,అలాగే జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి కార్యాలయంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా పని చేస్తున్న ఎ.శరత్‌గౌడ్‌ను, బండమీదిపల్లికి చెందిన మహాలక్ష్మి గ్రూప్ రిసోర్స్‌పర్సన్‌గా పని చేస్తున్న ముడావత్ లాలమ్మలను ప్రభుత్వ విధుల నుండి తొలగిస్తూ సంబంధిత శాఖల అధికారులు ఉత్తర్వులను జారీ చేశారు. పైముగ్గురు ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు ఫొటోలతో సహా ఆధారాలు రుజువైనందున వారిని ప్రభుత్వ సర్వీసు నుండి తొలగించడం జరిగినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కింద ప్రభుత్వ సర్వీస్ నుండి తొలగించబడతారు.



## ఈవిఎంలు,సియుబియు వివి ప్యాట్లను కమిషనింగ్ చేసి ఉంచాలి

- త్వరగా బిఎల్‌ఓలు ఓటర్ స్లిప్పులను పంపిణీ పూర్తి చేయాలి
- గద్వాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి
- మార్కెట్ యార్డులో ఈవిఎంల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**ఇటిక్యాల, నవంబరు23 ప్రభాతవార్త:** అలంపూర్ నియోజకవర్గానికి సంబంధించి ఈవిఎంలు, సియుబియు వివి ప్యాట్లకు సంబంధించి కమిషనింగ్ చేసి సిద్దంగా ఉంచాలని బిఎల్‌ఓలు బూతుల వారిగా పోలింగ్ స్లిప్పులను పంపిణీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. గురువారం అలంపూర్ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్,ఈవిఎం ఇంజనీర్లతో కలిసి కమిషనింగ్ చేసే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఓ, ఎపిఓలు 31



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి





వివి ప్యాట్ల కమిషనింగ్ అంశాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

సెక్టోరియల్ ప్రకారం 31 టేబుళ్లు ఏర్పాటు చేసి పంపిణీకి సిద్ధం చేసినట్లు తెలిపారు. అలంపూర్ నియోజకవర్గంలో 290 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని వాటికి సంబంధించిన 362 కంట్రోల్ యూనిట్లు, 362 బ్యాలెట్ యూనిట్లు కమిషనింగ్ చేసినట్లు తెలిపారు. ఇందుకుగాను 400ల మంది సిబ్బంది కమిషనింగ్‌లో పాల్గొన్నారని తెలిపారు. వివి ప్యాట్లను హారిజంటల్ మోడ్‌లో ఉంచాలని సూచించారు. ఈవిఎంల పంపిణీ రోజు ఎన్నికల సిబ్బందికి భోజనం, త్రాగునీరు సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం మానవ పాడు ఉన్నత పాఠాలలోని పోలింగ్ బూత్ నంబర్ 216 నుండి 216 నుండి 220 వరకు కలెక్టర్ తనిఖీ చేశారు. పోలింగ్ స్టేషన్‌లో విద్యుత్, ర్యాంపులు ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయలన్నారు. వెబ్ క్యాస్టింగ్ నిర్వహించాలన్నారు. బిఎల్‌ఓలు ఓటరు స్లిప్పులను అన్ని పంపిణీ చేశారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా పంపిణీ కానీ స్లిప్పులు అందజేయాలని ఆదేశించారు. అనంతరం ఇటిక్యాల మండల పరిధిలోని కోదండాపూర్ జడ్పీ హైస్కూల్‌లోని 34,35 పోలింగ్ స్టేషన్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగాకలెక్టర్ ఓటరు స్లిప్పులను పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ చంద్రకళ, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ సుబ్రహ్మణ్యం, ఆర్ఐ రజనీకాంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేష్, బిఎల్‌ఓలు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ప్రిసైడింగ్ అధికారులదే ప్రధాన భూమిక ఉంటుంది

- ఎన్నికల సాధారణ పరిశీలకులు సోమేష్ మిశ్రా

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 23,ప్రభాతవార్త:** ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్,సహాయ ప్రిసైడింగ్ అధికారులదే ప్రధాన భూమిక ఉంటుందని వనపర్తి ఎన్నికల సాధారణ పరిశీలకులు సోమేష్ మిశ్రా అన్నారు.గురువారం కే.డి.ఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిసైడింగ్,సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహించిన రెండవ దఫా శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి సందర్శించారు.ఆరు తరగతి గదుల్లో వేరు వేరుగా ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాలను సందర్శించారు ఎన్నికల పరిశీలకులు జరుగుచున్న శిక్షణ కార్యక్రమం తీరు ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ప్రధానమైతే అది విజయ వంతం కావడంలో పి.ఓ.,ఎ.పి.ఒ లది కీలక పాత్ర ఉంటుందన్నారు.వారు ఎంత బాగా శిక్షణ పొందితే ఎన్నికలు అంత సజావుగా జరిగినట్లే అని చెప్పారు.కంట్రోల్ యూనిట్,బ్యాలెట్ యూనిట్,వి.వి ప్యాట్ లను అమర్చడం,మాక్ పోలింగ్ నిర్వహించడం,క్లియర్ చేసి స్లీప్ లు తొలగించడం వంటివి ప్రధానంగా ఉంటాయని,వాటికి తోడు అన్ని రకాలైన ప్రోఫార్మాలను పూరించటం ఉంటుందన్నారు.అందుకే అణువంత అనుమానం ఉన్నా శిక్షణలోనే ఒకటికి పది సార్లు నివృత్తి చేసుకోవాలని సూచించారు.జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ వివరిస్తూ ప్రజలు చాలా నమ్మకంతో ఉన్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ వివరిస్తూ ప్రజలు చాలా నమ్మకంతో ఉన్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎన్నికలను అత్యంత పారద ర్శకంగా నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని సూచించారు.ప్రతిదీ ఎన్నికల నియ మావళికి లోబడి ఉండాలని సూచించారు.అనంతరం పక్కనే పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటరును పరిశీలించారు.మహబూబ్‌నగర్,అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించిన పోస్టల్ బ్యాలె ట్ ఓటింగ్ నిర్వహించగా ఈ రోజు 5 ఓట్లు పోల్ అయ్యాయని సహాయ రిటర్నింగ్ అధికారి కిషన్ తెలిపారు.



మాట్లాడుతున్న ఎన్నికల సాధారణ పరిశీలకులు సోమేష్ మిశ్రా, వనపర్తి కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

## వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

- కర్ణాటక మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీరాములు
- వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే బాధ్యత నాది: బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె అరుణమ్మ

**గద్వాల ప్రతినిధి నవంబర్ 23 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని తెరు మైదానంలో వాల్మీకుల మహా గర్జన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్ణాటక మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీరాములు, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికే అరుణమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్ణాటక మాజీ మంత్రి శ్రీరాములు మాట్లాడుతూ..గద్వాలలో వాల్మీకులకు అవకాశం వచ్చిందని వచ్చిన అవకాశాన్ని సద్వినియెగం చేసుకోవాలని అన్నారు.వాల్మీకి బిడ్డను గెలిపించుకొని వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు మీతో పాటు నేను కూడా ఉంటానని అన్నారు. కర్ణాటకలో వాల్మీకులు ఎస్టీ జాబితాలో ఉన్నందుకు 15





మంది ఎమ్మెల్యేలు ఇద్దరు ఎంపీలు ఉన్నారని వివరించారు. నేను ఆరు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఒక్కసారి ఎంపీగా గెలిచారని అన్నారు. వెనకబడిన జాతులు ఐక్యమత్యంగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చు అని ప్రజలకు వివరించారు.. అడవులలో ఉండి సంచారం చేసే వాల్మీకులను డీకే అరుణ పెద్ద మనసుతో తన స్థానం త్యాగం చేసి అవకాశం కల్పించాలని దానిని సద్వినియోగం చేసుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు.70వేల ఓటు బ్యాంకు ఉన్న వాల్మీకిలు బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బోయ శివ రెడ్డిని గెలిపించుకొని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ముందు ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ప్రతిపాదన పెడదామని డీకే అరుణమ్మ తో పాటు నేను ఇందు కోసం పోరాడుతారని వివరించారు. బిఆర్ఎస్ పార్టీ కుటుంబ పార్టీని వేల కోట్లు సంపాదించుకొని అభివృద్ధి మర్చిపోయారని అన్నారు. ఈ సందర్భంగా డీకే అరుణమ్మ మాట్లాడుతూ..రెడ్డిని కాదు బీసీని గెలిపించకండి. డీకే అరుణమ్మ ఎక్కడికి వెళ్లినా గద్వాల్ అభివృద్ధి గురించి ఆలోచిస్తుంది. అల్లుడిని గెలిపించడానికి శివరెడ్డిని పెట్టిందని చెప్పిన సన్యాసులను మూతి మీద తన్నండి.దమ్ముంటే బోయ వాల్మీకి బీసీ బిడ్డ శివారెడ్డిని గెలిపించండి.డబ్బులకు అమ్ముడుపోయి, వెన్నుపోటు పొడిచి చేతకాని సన్యాసులు మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉంది 2014లో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తానని గట్టు భీముడును ఎమ్మెల్సీ ఇస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్ మోసం చేశాడు అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ ఉచిత విద్య ఉచిత వైద్యం అర్హులు ఉన్న ఇద్దరికి పింఛన్ ఇస్తుందనిఅన్నారు.మహిళా సంఘాలకు 10పైసలు వడ్డీ రుణాలు ఇస్తుందని ఉజ్వల పథకం కింద సంవత్సరానికి నాలుగు సిలిండర్లు ఉచితంగా ఇస్తారని అన్నారు.పేద ప్రజల కలలు సాకారం కావాలన్నా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని బీసీ ముఖ్యమంత్రి, ఇక్కడ బీసీ వాల్మీకి బోయ శివారెడ్డిని గెలిపించుకొని గద్వాల ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రరెడ్డి అసెంబ్లీ కన్వీనర్ రామంజనేయులు,వాల్మీకి నాయకులు వైండింగ్ రాములు వీరాబాబు, కృష్ణవేణి రామాంజనేయులు ,దాసు, శాలప్ప తదితరులు ఉన్నారు.



## శ్రీశైలం నిర్వాసితులకు న్యాయం చేస్తా

- 12 నెలల్లో శ్రీశైలం నిర్వాసితుల సమస్య పరిష్కరిస్తా
- కొల్లాపూర్ బిజెపి ఇంఛార్జి ఎల్లేని సుధాకర్‌రావు

**చిన్నంబావి, నవంబరు 23 ప్రభాతవార్త:** శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంతో సర్వస్వం కోల్పోయి నిర్వాసితులుగా మారిన కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని శ్రీశైలం నిర్వాసితుల సమస్యలు 12 నెలల్లో పరిష్కరిస్తానని, జిఓ 98,68 అమలుకు పూర్తి బాధ్యత తీసుకుంటానని కొల్లాపూర్ బిజెపి ఇంఛార్జి ఎల్లేని సుధాకర్‌రావు హామీ ఇచ్చారు. గురువారం చిన్నం బావి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రీశైలం నిర్వాసితుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ప్రభుత్వాలు కొల్లాపూర్ నియోజకవర్గం శ్రీశైలం నిర్వాసిత ప్రజలకు న్యా యం చేయలేదని, వారికోసం విడుదల చేసిన జిఓ 98,68 పరిహారం మరియు ప్యాకేజీలు ఇవ్వకుండా వారి సమస్యలు అమలుకు నోచు కోలేదని ఇది గత పాలకుల నిర్లక్ష్యమని ఆయన అన్నారు. 30 ఏళ్లుగా సోమశిల సిద్దేశ్వరం బ్రిడ్జి, జాతీయ రహదారికి చేస్తానని ఎవరుహామీ ఇవ్వలేదని, గత ఎన్నికల్లో బిజెపి హామీ ఇచ్చిందని ఎన్నికల్లో గెలవక పోయినా బ్రిడ్జి కం జాతీయ రహదారిని మంజూరు చేయించి నేడు పనులు సైతం కొనసాగుతున్నాయని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నానని ఆయన అన్నారు. అలాగే ప్రస్తుత ఎన్నికల్లో మరోసారి బిజెపి హామీగా నంద్యాల నుంచి జడ్చరన వరకు రైల్వేలైన్, అలంపూర్ నుంచి దేవరకొండ వరకు జాతయ రహదారి, వెల్టూరు గుందిమల్ల బ్యారేజీ, శ్రీశైలం నిర్వాసితులకు అండగా ఉండి మరోసారి సమస్య ఉత్పన్నం కాకుండా 12 నెలల కాలంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఒకసారి బిజెపికి అవకాశం కల్పిస్తే, రాబోయే తరాలకు ఉపయోగపడే పనులు చేపడతానని ఆయన అన్నారు. కొల్లాపూర్‌ను జంక్షన్ చేసి 100 కంపెనీలతో పారిశ్రామిక వాడను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. శ్రీశైలం నిర్వాసితులకు ఇంటికి ఒక ఉద్యోగం పరిహారం అందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే వెల్టూరు గుందిమల్ల బ్యారేజ్ నిర్మాణానికి ప్రయత్నిస్తానని వచ్చే బిజెపి ప్రభుత్వంలో పూర్తిచేసి ప్రజల ముందుకు వస్తానని అన్నారు. కార్యక్రమంలో శ్రీశైలం నిర్వాసితుల సంఘం నాయకులు మధుగం కాశన్న యాదవ్, పెరుమాళ్ళ శ్రీనివాస్, శ్రీశైలం నిర్వాసితుల సమన్వయకర్త, బిజెపి నాయకులు బూర్గుల మునిస్వామి, బిజెపి మండల అధ్యక్షులు జగ్గారి శ్రీధర్‌రెడ్డి, బిజెపి, ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నయ్య యాదవ్, చిన్న మల్లయ్య, గణేష్‌రెడ్డి, సంపత్‌కుమార్, విజయ్ కుమార్, కిరణ్‌కుమార్, నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాల శ్రీశైలం నిర్వాసితులు పాల్గొన్నారు.




నిర్వాసితుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న సుధాకర్‌రావు

## భూత్పూర్‌లో ఘనంగా సదర్ ఉత్సవాలు

**భూత్పూర్,నవంబర్ 23, ప్రభాతవార్త:** భూత్పూర్ పట్టణంలోని శ్రీరామ లింగేశ్వరాలయ ప్రాంగణంలో గురువారం రాత్రి యాదవులు సదర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఐదు మహిశాలను అందంగా అలంకరించి యాదవ సంఘం సభ్యులు విన్యాసాలు చేయిస్తూ భారీ ప్రదర్శన నిర్వహించారు. మహిశాల విన్యాసాలను తిలకించేందుకు మహిళలు, పిల్లలు,యాదవ సంఘం నాయకులు, సభ్యులు,యాదవులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. యాదవ పెద్దలను సంఘం అధ్యక్షుడు అర్వ కృష్ణయ్య, మాజీ అధ్యక్షుడు కడప కృష్ణయ్య పూలమాలలతో సన్మానించారు. విన్యా సాలకు సిద్దమైన మహిశాలకు హారతిలిచ్చిపూలమాలలు వేశారు.ఈ కార్య క్రమంలో హన్మంతు,సత్తయ్య,శివకుమార్, రాము, ప్రవీణ్, సాయిరాం, మల్లేష్,మహేష్,ఆనంద్,శేఖర్,సాయులు,దుబాయ్ సాయిలు, కడప సాయిలు,తిమ్మక్కల శేఖర్,సురేష్,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.





భూత్పూర్ శివాలయం వద్ద సదర్ ఉత్సవాలు నిర్వహిస్తున్న యాదవులు

## ఈవీఎం వివిప్యాట్ల కమిషనింగ్ ప్రారంభం

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 23,ప్రభాతవార్త :** వనపర్తిలో ఈవీఎం వివిప్యాట్ల కమీషనింగ్ ప్రారం భమైనట్లు జిల్లా ఎన్నికల అధికా రి తేజస్ నందలాల్ పవార్ తెలిపారు.సోమవారం చిట్యాల వ్యవ సాయ మార్కెట్ గోదాములో ఎన్నికల సెక్టోరియల్ అధికారుల తో ఎన్నికలలో పోటీ చేసే అభ్య ర్థుల ముందు వనపర్తి రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావు జి ల్లా ఎన్నికల అధికారి తేజస్ నం దలాల్ పవార్,జిల్లా ఎన్నికల సా ధారణ పరిశీలకులు సోమేశ్ మి శ్రా సమక్షంలో ఈవీఎంల కమీష నింగ్ ప్రారంభించినట్లు తెలిపా రు. ఈసీఐ నిబంధనాల ప్రకారం ఈవియంల రెండవ దశ ర్యాండ మైజేషన్ ప్రకారం క్రమ పద్దతిలో మ్యాచింగ్ చేసిన బ్యాచింగ్లను స్ట్రాంగ్ రూమ్లో భద్రపరిచిన కంట్రో ల్,యూనిట్ల బ్యాలెట్ యూనిట్ల,వివి ప్యాట్‌లను వీడియో గ్రఫీ ద్వారా తెరిచి ఈవీఎంలను ఈసీఐ ఎల్,బెల్ ఇంజనీర్లతో ఈవీఎంల కమీషనింగ్ చేసినట్లు తెలిపారు.వనపర్తి నియోజకవర్గంలో 28 సెక్టోరియల్ బృందాలకు,28 రూట్‌ల వారీగా ఈనెల 23,24 తేదీలలో కమీషనింగ్ చేసి స్ట్రాంగ్ రూ మ్లో భద్రపరుస్తారని తెలియజేశారు. అధికారులందరూ ఈవీఎం కమీషనింగ్‌పై ఎలాంటి అనుమానం లేకుండా సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని ఈసందర్భంగా అధికారులకు సూచించారు.

